

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ

# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్

డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , మంగళవారం 10-02-2026 సంపుటి :02 సంచిక : 122 పేజీలు :04 వెల : 3.00


# ఏ అవసరం ఉన్నా అండగా నిలుస్తా



## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం, ఫిబ్రవరి 9: మధిరకు కావాల్సింది అభివృద్ధి మాత్రమే అని.. రాజకీయాలు కాదని అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మధిరలో డిప్యూటీ సీఎం భారీ రోడ్ షోలో పాల్గొన్నారు.ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# సర్

### ప్రక్రియలో అడ్డంకులు కల్పించవద్దు




బెంగాల్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సోమవారంనాడు కీలక వ్యాఖ్యలు చేసింది. 'సర్' ప్రక్రియకు అడ్డంకులు కల్పించే ఎలాంటి ప్రయత్నాలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేసింది.బెంగాల్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సోమవారంనాడు కీలక వ్యాఖ్యలు చేసింది. 'సర్' ప్రక్రియకు అడ్డంకులు కల్పించే ఎలాంటి ప్రయత్నాలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. ఏదైనా బెటర్‌మెంట్ చేయాల్సిన అవసరం వచ్చినట్లయితే తామే కల్పించుకుంటామని తెలిపింది. పశ్చిమబెంగాల్‌లో 'సర్' ప్రక్రియను ఫిబ్రవరి 14 నుంచి

# ఓటుకు నోటు




## కేసు సాక్ష్యాలను కాల్చేశారు

జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 9
సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని ఆరోపించారు సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని ఆరోపించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ




# రష్యా చమురుపై సందిగ్ధం

### అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో గందరగోళం

అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో గందరగోళం, రష్యా చమురు కొనుగోళ్ల నిలిపివేతపై అయోమయం కనిపిస్తున్నాయి. రష్యా చమురు కొనుగోళ్ల 3

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణం మరింత అభివృద్ధి

## హామీలను నెరవేరుస్తున్నాం

### పెద్దపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం.

### త్వరలో పెద్దపల్లిలో ఐటీ పార్కు, ఆటోనగర్ ఏర్పాటు

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు








**తెలంగాణ జీవగడ్డ, పెద్దపల్లి**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అధ్యక్షతన సోమవారం రోజున నిర్వహించిన యుద్ధ భేరి సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,హాజరై మాట్లాడుతూఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుతోపాటు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. గూడులేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆశ్రయం కల్పించినట్లు పేర్కొన్నారు. నిరుపేదలకు త్వరలోనే ఇంటి స్థలాలను కేటాయించి గేటెడ్ కమ్యూనిటీ కాలనీ ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో త్వరలోనే ఐటీ పార్కు ఏర్పాటు చేయబోతున్నట్లు, ఆటో కార్మికుల కోసం ఆటో నగర్ నిర్మాణానికి స్థల సేకరణ కూడా చె స్తున్నామని ప్రకటించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ మంజూరులో పెద్దపల్లి అగ్ర స్థానంలో నిలిచిందని, అందుకు స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు కృషి ఫలితమేనన్నారు. రూ. కోటితో జిల్లా కేంద్రంలో అంబేద్కర్ స్టడీ కోచింగ్ సెంటర్ భవన నిర్మాణం. అత్యాధునిక ఎ కర్యాలతో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. అర్హులైన రైతులందరికి రూ. 2రెండు లక్షల రుణ మాఫీ అందించామని, సన్న వడ్లకు ఐదు వంధల బోనస్ చెల్లించిన ఘనత కాంగ్రెస్ సర్కారుదేనన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తించి పెద్దపల్లి పట్టణ ప్రజలు అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూపెద్దపల్లి పట్టణాభివృద్ధికి రూ.92 కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. మరో రూ.22 కోట్లు మంజూరు చేయించామని గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమాన్ని జోడెద్దుల్లా పరిగెత్తిస్తున్నట్లు వివరించారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో 36 మంది కాంగ్రెస్ అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించే బాధ్యత ప్రజలదేనని, పట్టణాభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని ఎమ్మెల్యే ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెద్దపల్లి నియోజకవర్గానికి నిధుల ప్రవాహాన్ని తెప్పిస్తానని చెప్పారు. ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన వెంటనే పారదర్శకంగా జవాబుదారితనంతో ప్రజలకు సేవ చేసి గుర్తింపు పొందాలని సూచించారు. -పట్టణాభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎన్నికల ఇన్చార్జ్ లు,మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్ అభ్యర్థులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



# సావర్కర్‌కు

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆదేశిస్తే దిగిపోవడానికి సిద్ధమేనని ఆ సంస్థ చీఫ్ మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. తనకు 75 ఏళ్లు పూర్తయ్యాయని, సాధారణంగా 75 ఏళ్లు దాటాక ఏ పదవిలోనూ లేకుండా పనిచేయాలంటారని.
బంగ్లాలో హిందువులు ఐక్యంగా పోరాడాలి
నాకు 75 ఏళ్లు నిండాయి..
అయినా పదవిలో కొనసాగాలని సంఘ్ చెప్పింది
ఆదేశిస్తే దిగిపోతా: మోహన్ భాగవత్
ముంబై, ఫిబ్రవరి 8: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆదేశిస్తే దిగిపోవడానికి సిద్ధమేనని ఆ సంస్థ చీఫ్ మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. తనకు 75 ఏళ్లు పూర్తయ్యాయని, సాధారణంగా 75 ఏళ్లు దాటాక ఏ పదవిలోనూ లేకుండా పనిచేయాలంటారని, సంఘ్




ఆదేశిస్తే తప్పుకుంటానని చెప్పారు. అయితే తనను సంఘ్ కొనసాగాలని చెప్పిందన్నారు. ముంబైలో జరిగిన సంఘ్ శతాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ-సంఘ్ పరివార్‌లో రిటైర్‌మెంట్‌పై చర్చ జరుగుతున్న సమయంలో భాగవత్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.
అన్ని వర్గాలను పరిగణనలోకి తీసుకుని, ఎలాంటి వివాదాల్లేకుండా ఉమ్మడి పౌరస్మృతి రూపొందించాలని భాగవత్ అన్నారు. మెజార్టీ, మైనార్టీ లేదని, అంతా ఒకటే సమాజమన్నారు. ముస్లిం, క్రైస్తవ సమాజాలతో పరస్పర విశ్వాసం, స్నేహంతో చర్చలు సాగాలన్నారు. జనాభా అసంతులనకు మతమార్పిళ్లు, అక్రమ చొరబాట్లు, జననాల రేటు తగ్గడం కారణమని చెప్పారు. కనీసం ముగ్గురు పిల్లల్ని కనాలని, అయితే ఇది ఆయా కుటుంబాల ఇష్టాన్ని బట్టి ఉంటుందన్నారు. ప్రలోభాలతో పాటు బలవంతంగా మతం మారిన వారిని తిరిగి హిందూమతంలోకి తీసుకువచ్చేందుకు ఘర్ వాపసీ సరైన పరిష్కారమని చెప్పారు. దేశంలో ప్రస్తుతం కులాన్ని రాజకీయ, స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని పేర్కొన్నారు. ఏ కులం వారైనా సంఘ్ చీఫ్ కావొచ్చని భాగవత్ స్పష్టం చేశారు. వందేళ్ల ఆర్‌ఎ?సఎస్ యువ సంస్థ అని చెబుతూ, కార్యకర్తల సగటు వయసు 28అని, 25కు తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నామని చెప్పారు. దేశ ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు భావిస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో 1.25కోట్ల మంది హిందువులు ఐకమత్యంతో పోరాడాలని సూచించారు. వీర్ సావర్కర్‌కు భారతరత్న ఇస్తే దాని ప్రతిష్ఠ

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం



సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని ఆరోపించారుసీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని ఆరోపించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు.అనుచిత వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి సింగరేణిని ఆగం చేసేందుకు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ.4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకాలు తీసుకుంటున్న వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి మోసపోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదని ఫైర్ అయ్యారు.కేటీఆర్ పర్యటనలో ఉద్రిక్తత..జయశంకర్ భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ వచ్చారు. ఆయన పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేటీఆర్ కార్నర్ మీటింగ్ సందర్భంగా సామాజిక కార్యకర్త, దివంగత రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగించారు. కేటీఆర్ కార్నర్ మీటింగ్ నేపథ్యంలో రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగింపుపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. త?మ తండ్రి ఫ్లెక్సీని కావాలనే బీఆర్ఎస్ నేతలు తొలగించారంటూ రాజలింగమూర్తి కుమార్తె ఆరోపించారు. ఈ క్రమంలో రాజలింగమూర్తి కుమార్తె రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మా నాన్నను బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, గండ్ర వెంకటరమణారెడ్డి, హరిబాబు కలిసి హత్య చేశారని ఆమె ఆరోపించారు.

# రష్యా చమురుపై సందిగ్ధం





న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో గందరగోళం, రష్యా చమురు కొనుగోళ్ల నిలిపివేతపై అయోమయం కనిపిస్తున్నాయి. రష్యా చమురు కొనుగోళ్ల నిలిపివేతపై కేంద్ర వాణిజ్య, విదేశాంగ శాఖ మంత్రులు ఇద్దరూ సమాధానం దాటవేయడం చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం అమెరికాలో ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో సమావేశమైన అనంతరం మన విదేశాంగ మంత్రి జైశంకర్ వాణిజ్య ఒప్పందంపై మాట్లాడారు. రష్యా చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేస్తుందా? అని మీడియా ప్రశ్నిస్తే.. దాని గురించి తనకు తెలియదని, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ను అడగడం మంచిదని సమాధానమిచ్చారు. ఇదే అంశంపై శనివారం పీయూష్ గోయల్‌ను అడిగితే.. 'రష్యా చమురు కొనుగోళ్ల నిలిపివేతపై విదేశాంగ శాఖనే సమాచారం ఇస్తుంది' అంటూ దాటవేశారు. ఈ అంశానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. పీయూష్ గోయల్ కూడా అంతర్జాతీయ పరిణామాలకు అనుగుణంగా వివిధ మార్గాల్లో చమురు కొనుగోలు కోసం చర్యలు చేపడుతున్నామని మాత్రమే చెప్పారు. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపేస్తామన్న భారత హామీ మేరకు 25శాతం అదనపు సుంకాలు తొలగిస్తున్నామంటూ అమెరికా అధ్యక్షుడు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. భారత్ ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగా గానీ రష్య చమురును కొనుగోలు చేస్తే.. మళ్లీ 25శాతం సుంకాలు వసూలు చేస్తామని హెచ్చరించారు. మరోవైపు చమురు కొనుగోళ్లు నిలిపేస్తామని భారత్ నుంచి తమకు అధికారిక సమాచారమేదీ రాలేదని రష్యా ప్రకటించింది. తనకు వీలైన చోట చమురు కొనుగోలు చేసే హక్కు భారత్‌కు ఉందనీ పేర్కొంది.

వాణిజ్య ఒప్పందం పరిస్థితి ఏంటి?

అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందంపై ట్రంప్ తొలుత ప్రకటన చేశారు. ఒప్పందం కుదిరిందని, సుంకాలను 18శాతానికి తగ్గిస్తున్నామని.. ఇది వెంటనే అమల్లోకి వస్తుందని గత సోమవారం ప్రకటించారు. ట్రంప్ చెప్పినట్టుగా ఒప్పందం వెంటనే అమల్లోకి రాలేదు. ఒప్పందం తుది దశలో ఉందని, నాలుగైదు రోజుల్లో సంయుక్త ప్రకటన చేస్తామని.. ఆ వెంటనే అమెరికా సుంకాల తగ్గింపు అమల్లోకి వస్తుందని మంగళవారం పీయూష్ గోయల్ ప్రకటించారు. శనివారం విడుదల చేసిన అమెరికా-భారత్ సంయుక్త ప్రకటనలో మధ్యంతర ఒప్పందం ఫ్రేమ్‌వర్క్ మాత్రమే ఖరారైందని పేర్కొన్నారు. 18శాతానికి సుంకాల తగ్గింపు అమల్లోకి రాలేదు. ఇక ఆదివారం పీయూష్ గోయల్ పీటీఐ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సంయుక్త ప్రకటనలో విడుదల చేసింది రెండు పేజీల ఫ్రేమ్‌వర్క్ మాత్రమేనని, చేర్చాల్సిన అంశాలు ఇంకా చాలా ఉన్నాయని పేర్కొన్నారు. పలు రకాల అమెరికా ఉత్పత్తులు వచ్చిపడకుండా భారత్ రక్షణలు కోరినట్టుగానే.. అమెరికా కూడా పలు అంశాల్లో రక్షణలు కోరుతోందని వెల్లడించారు. ఈ ప్రక్రియ కొనసాగుతోందని, ఇంకా చాలా అంశాల్లో స్పష్టత రావాల్సి ఉందని చెప్పారు. దీనితో వాణిజ్య ఒప్పందం పరిస్థితి ఏమిటి? ఏ స్థాయిలో ఉన్నట్టు? సంయుక్త ప్రకటనలో ఇచ్చిన రక్షణలు ఉంటాయా, మారుతాయా? అమెరికా రక్షణలు కోరితే.. మన ఎగుమతుల పరిస్థితి ఏమిటి? సుంకాల తగ్గింపు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# బెంగాల్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై విచారణ

బెంగాల్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సోమవారంనాడు కీలక వ్యాఖ్యలు చేసింది. 'సర్' ప్రక్రియకు అడ్డంకులు కల్పించే ఎలాంటి ప్రయత్నాలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేసింది.బెంగాల్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సోమవారంనాడు కీలక వ్యాఖ్యలు చేసింది. 'సర్' ప్రక్రియకు అడ్డంకులు కల్పించే ఎలాంటి ప్రయత్నాలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. ఏదైనా బెటర్‌మెంట్ చేయాల్సిన అవసరం వచ్చినట్లయితే తామే కల్పించుకుంటామని తెలిపింది. పశ్చిమబెంగాల్‌లో 'సర్' ప్రక్రియను ఫిబ్రవరి 14 నుంచి 21వ తేదీ వరకూ మరో వారం పొడిగిస్తున్నట్టు పేర్కొంది.'ఏవైనా ఆదేశాలు, స్పష్టత అవసరమైతే మేమే జారీ చేస్తాం. అంతేకానీ సర్ ప్రక్రియను అడ్డుకోవడాన్ని మాత్రం అనుమతించం. అన్ని రాష్ట్రాలు దీన్ని అర్థం చేసుకోవాలి'






# నీలవే.. ట్రైలర్! ముద్దులతో ముంచెత్తారుగా



సౌమిత్, శ్రేయసి సేన్ నూతన జంట హీరోహీరోయిన్లుగా రూపొందిన రొమాంటిక్ లవ్ స్టోరి చిత్రం నిలవే.సౌమిత్ , శ్రేయసి సేన్ నూతన జంట హీరోహీరోయిన్లుగా రూపొందిన రొమాంటిక్ లవ్ స్టోరి చిత్రం నిలవే (చీఆశ్రీఖజవ). గిరిధర్ పోలాడి, సాయి, రాజ్ అల్లాడ నిర్మించిన ఈ చిత్రానికి సౌమిత్, వెన్నం సాయి సంయుక్తంగా దర్శకత్వం చేశారు. హర్ష చెముడు సుప్రియ కీలక పాత్రలు చేశారు. పూర్తి యూత్ లవ్, రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 13న ప్రేక్షకులకు ఎదుటకు రానుంది.ఈ నేపథ్యంలో తాజాగా రిలీజ్ చేసిన ట్రైలర్ యూత్‌లో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. ఇద్దరు లవర్స్ గాఢమైన ప్రేమలో ఉండడం, వారిరువురి మధ్య విభేదాలు వచ్చి వేరు పడడం ఆపై ప్రేయసి కోసం ప్రియుడి ఆరాటం నేపథ్యంలో సినిమా సాగినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. మధ్యలో గాఢమైన ముద్దులతో, టేకింగ్‌తో అర్జున్ రెడ్డి సినిమాను ఫాలో అయినట్లు తెలుస్తోంది.